## సిలికానాంధ్ర సభ్యుల వేడుకలు, విశేషాలు






సిలికానాంధ్ర ఉపాధ్యక్షుడు అయ్యగారి శాంతివర్ధన్ కుమార్ భార్య, సిలికానాంధ్ర పుట్టిన వద్దనుంచీ అన్ని కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్న శ్రీమతి అయ్యగారి లలిత సీమంతాన్ని, కూచిభొట్ల ఆనంద్, శాంతిలు ఫిబ్రవరి 25 వ తేదీ సాయంకాలం తమ నివాసంలో అతివైభవంగా నిర్వహించారు.సంప్రదాయ బద్ధంగా జరిగిన ఈకార్యక్రమానికి మిత్రులు, శ్రేయోభిలాషులు వందలాది మంది హాజరై త్వరలో తల్లిదండ్రులు కాబోతున్న శ్రీమతి లలిత, శాంతివర్ధన్‌లను మనసారా అభినందించారు.







సిలికానాంధ్రలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ విభాగంలో అతి చురుకుగా పాల్గొనే అక్కినేపల్లి రమాకాంత్, మధుర గాయని శ్రీమతి మాధురిలు క్యుపర్టినోలో సొంత ఇల్లు కొనుక్కుని మార్చి 4వ తేదీన గృహ ప్రవేశం జరుపుకున్నారు. బంధు మిత్రులు పలువురు హాజరై రమాకాంత్, మాధురి దంపతులకి తమ శుభాకాంక్షలు తెలియచేశారు.



ప్రముఖ జానపద గాయని కళాప్రపూర్ణ, వింజమూరి(అవసరాల) అనసూయా దేవి గారికి ఫిబ్రవరి23వ తేదీన హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో 'లైఫ్ టైమ్ ఎఛీవ్‌మెంట్ అవార్డు' ని ప్రదానం చేశారు. శ్రీ వంశీ రామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీ సి.నారాయణ రెడ్డి , శ్రీ పాలగుమ్మి విశ్వనాథం ..వగైరా ప్రముఖులు పలువురు హాజరై అనసూయా దేవి గారికి తమ అభినందనలు తెలియచేశారు.



